



# అనంత ప్రభ

తెలుగు దిన పత్రిక



అనంతపురం శ్రీ సత్యసాయి 5

శనివారం 08- 02 - 2025


# వైద్య ఆరోగ్యశాఖకు అవినీతి జబ్బు

అనంతపురం, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీమతి భ్రమరాంబికా దేవి గడిచిన సంవత్సర కాలంలో తిరుపతి రుయా హాస్పిటల్ లో ఆర్వో గా నుంచి అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు కోట్లాది రూపాయలు వివిధ మార్గాల ద్వారా సిబ్బందితో నైతేనేమి ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లో యజమానులతోనైతే నేమి ప్రైవేట్ ల్యాబ్ డయాస్టిక్ సెంటర్ లతో నైతేనేమి కొంతమంది వైద్యారోగ్య సిబ్బంది మాస్ మీడియా అధికారులు ఎల్ ఉమాపతి ప్రస్తుతం రిటైర్డ్ అయిన వ్యక్తి త్యాగరాజు ప్రస్తుతం జిల్లా మాస్ మీడియా అధికారిగా ఇన్చార్జిగా ఉన్న వ్యక్తి గంగాధర్ ఉప మాస్ మీడియా జిల్లా అధికారి హెల్త్ సూపర్వైజర్ వేమారెడ్డి సీసీగా మల్లికార్జున శ్రీనివాసులు మరి ముఖ్యంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గిరిజ మనోహర్ రావు ద్వారా ప్రతి పనికి ఒక రేటు పెట్టి ముడుపులు తీసుకుంటున్న విషయాలు నగ్న సత్యాలు అన్న విషయాలు.గత నాలుగు మాసాల నుంచి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ల ద్వారా కోడై కూస్తున్నాయి ఎంతో అమాయకంగా కనిపించే ఈ భ్రమరాంబిక దేవి తనదైన శైలిలో ముక్కు పిండి లక్షలాది రూపాయలు ఒక్కొక్కరి నుంచి వసూలు చేయడం అందరినీ ఆశ్చర్య చెకితులను చేస్తున్నది గత ఎనిమిది నెలల కిందట రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టి కృష్ణ బాబు అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలలో వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాలలో డిప్టేషన్ మీద అయితే నేమి వర్క్ ఆర్డర్ మీద అయితే నేమి అక్కడక్కడ ఉన్న గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాలనుంచి వారి వారి యధా స్థానాలకు గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వారి సేవలు యధా విధంగా అందడానికి వారు ఎక్కడ వేతనాలు తీసుకుంటున్నారు అక్కడే పని చేసే లాగున చూడాల్సిందిగా సచివాలయం నుంచి వెలగపూడి ప్రభుత్వ ఉత్తర్వులు పంపి ఉన్నారు. అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉన్నతాధికారి కృష్ణబాబు ఆదేశాలను అమలు చేస్తూ అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో 53 మంది వివిధ క్యాడర్లకు చెందిన వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు తక్షణమే రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చి వాటిని విజయవాడలోని ఉన్నతాధికారులకు అమలుపరచినట్లుగా పంపింది విజయవాడ గొల్లపూడి లోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ శ్రీమతి పద్మావతి మేడం గారు కూడా వాస్తవంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ భ్రమరాంబిక దేవి సంతకం చేసిన ఉత్తర్వులను చూసి 53 మంది రిలీవైనరేమో అని నమ్మినారు కానీ ఇక్కడే తెలివిగా బ్రమరాంబికా దేవి ఒక పాచిక వేసింది 53 మంది సిబ్బంది జీతాలు తీసుకుంటున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లకు స్వయంగా ఫోన్ చేసి వారు తిరిగి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాల్లోనే పనిచేస్తారు మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రారు కానీ మీరు డ్రాయింగ్ ఆఫీసర్లుగా వారికి మీ మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనే పనిచేస్తున్నట్లుగా ఎఫ్ ఆర్ ఎస్ చూడకుండానే నెల నెల వేతనాలు ఇవ్వాల్సిందిగా మౌలికమైన ఆదేశాలు ఇచ్చినారు జిల్లా అధికారి ఫోన్ లో చెప్పిన మౌలిక ఆదేశాలను కిందిస్థాయి సిబ్బంది మెడికల్ ఆఫీసర్లు యధావిధిగా అమలుపరిచినారు ఈతంగమంతా కొన్ని నెలలుగా జరుగుతుండగా 53 మంది డిప్రెషన్ లో ఉన్న ఒక ఏఎన్ఎం పుట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ అనంతపురంలో ఉంటూ అనుకోకుండా ఒక యూనియన్ నేతతో గొడవ పడింది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోనే అందుకు బాధపడిన ఆ యూనియన్ నేత తనకు రాష్ట్ర స్థాయి నాయకులతో సంబంధాలు ఉన్న దరిమెల ఎంపీ కృష్ణ బాబుకు ఫోన్ చేసి అక్టోబర్ 30వ తేదీన అనంతపురం జిల్లాలో అనధికారిక డిప్టేషన్లలో 53 మంది సిబ్బంది ఉన్నారని వారి పైన తక్షణమే చర్యలు




తీసుకోవాల్సిందిగా ఫోన్ లో రిక్వెస్ట్ గా కోరిన తక్షణమే స్పందించిన కృష్ణ బాబు వారి వివరాలు వాట్సాప్ లో చాటింగ్ చేయమని ఆ యూనియన్ నేతకు సూచించారు మీకు ఏదైనా భయము ఉంటే ఒక తెల్ల కాగితం మీద సంతకం లేకుండా కేవలం సిబ్బంది వివరాలు మాత్రమే పంపమని చెప్పి ఉన్నారు అలాగే చేసిన యూనియన్ నేత నాలుగు గంటలకు తెల్ల కాగితం పోయిన 53 మంది పేర్లు రాసి సంతకం లేకుండానే ఎంపీ కృష్ణ బాబుకు వాట్సాప్ లో పంపిన దరిమెల గంట వ్యవధిలోనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బ్రమరాంబిక దేవుని తీవ్రంగా మందలించి వారిని వారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జీతాలు తీసుకుంటున్న యధా విధి స్థానాలకు వెళ్లే లాగున చూడాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నారు అలాగే నవంబర్ 4వ తేదీన కడప రీజినల్ డైరెక్టర్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రామ గిడ్డయ్య గారిని అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బ్రమరాంబికా దేవి అవినీతి అవకతవకలపై విచారణ చేసి సమగ్రమైన రిపోర్టు తొందరగా అందజేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చి ఉన్నారు నవంబర్ 4వ తేదీన డైరెక్టర్ ఆఫ్ హెల్త్ శ్రీమతి పద్మావతి మేడం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు విచారణ జరిపిన కడప ఆర్డి రామ్ గిడ్డయ్య పలువురు యూనియన్ నేతలను డిప్టేషన్లలో పనిచేస్తున్న 53 మంది సిబ్బందిని వేరువేరుగా విచారించి సమగ్రమైన రిపోర్టు వారం రోజుల్లోనే అంటే నవంబర్ పదో తారీకు ని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ మేడమ్ గారికి పంపడం జరిగింది ఈ హఠాత్పరిణామానికి ఆశ్చర్యపోయిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ భ్రమరాంబికా దేవి ఎంపీ కృష్ణబాబు తో ఫోన్లో మాట్లాడిన సదరు యూనియన్ నేతపైన అనంతపురం జిల్లా కలెక్టర్ గారికి ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శుల చేత ఒక ఫిర్యాదు ఇప్పించి తనకున్న తెలివితేటలతో జిల్లా కలెక్టర్ గారికి సదరు రిపోర్ట్ పంపించి ఆ యూనియన్ నేతను కడప ఆర్డీ కార్యాలయానికి సరెండర్ 16వ తారీఖున నవంబర్ నెల చేయించడం జరిగింది అనుకోకుండా జరిగిన బదిలీ ఉత్తర్వులను తీసుకున్న సదరు యూనియన్ నేత నవంబర్ 21వ తేదీన విజయవాడ హైకోర్టుకు వెళ్లి లాయర్ ద్వారా తనకు న్యాయ సూత్రాలకు విరుద్ధంగా అన్యాయం జరిగిందని కేసు వేయడం జరిగింది.

విచారించిన హైకోర్టు జడ్జి వారు డిసెంబర్ మూడో తేదీన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ భ్రమరాంబికా దేవి ఇచ్చిన ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ ఆ యూనియన్ నేతను యధా స్థానంలో పనిచేయాల్సిందిగా ఆదేశించారు తిరిగి యూనియన్ నేత తనను చేర్చుకోవాల్సిందిగా విధులలో జాయినింగ్ రిపోర్ట్ సమర్పించగా సదరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భ్రమరాంబికా దేవి ససేమిరా చేర్చుకోలేదు అనంతరం యూనియన్ నేత రాజకీయ నాయకులు ఒత్తిడితో సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి మరియు కృష్ణ బాబు దృష్టికి తీసుకు వెళ్లడంతో వారి ఉత్తర్వుల మేరకు డిసెంబర్ 10 తేదీన పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తలవగి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సదర్ యూనియన్ నేతను విధులలోకి చేర్చుకోవడం జరిగింది తదనంతరం జరిగిన పరిణామాలకు లోకాయుక్త కార్యాలయంలో కర్నూలులో అతని వద్ద ఉన్న ఆధారాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పైన రాత మూలక ఫిర్యాదు చేయడం జరిగింది. ఆధారాలను విశ్వసించిన లోకాయుక్త జడ్జిగారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పైన కేసు నమోదు చేయడం జరిగింది లోకాయుక్తలో తదనంతరం జరిగిన పరిణామాలతో విసుపోయిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సిబ్బంది సదర్ యూనియన్ నేతతో చర్చలు జరిపి ఒక రాజీ మార్గంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబిక దేవి సమక్షంలో వారి చాంబర్ లోనే ఏవో గిరిజా మనోహర్ ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ సూపర్డెంట్లు విజయభాస్కర్ రెడ్డి శ్రీనివాసులు ఎస్టాబ్లిష్మెంట్ క్లర్కులు మరియు జిల్లా ప్రోగ్రామ్ అధికారుల సమక్షంలో దాదాపు మూడు గంటలపాటు చర్చలు జరిపి సమాజంలో వైద్య ఆరోగ్యశాఖ పరువు బజారున పడుతున్నదని సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని ఒక రాజీమార్గాన్ని ఎన్నుకొని ఇరువర్గాలు ఒప్పందం చేసుకొని సంతకాలతో ఒక అగ్రిమెంట్ కుదుర్చుకోవడం జరిగింది అనంతరం ఆ యూనియన్ నేత సదరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి వారి సమక్షంలోనే క్షమాపణలు చెప్పి లోకాయుక్త కర్నూలు కార్యాలయంలోని కేసును కూడా వాపస్ తీసుకుంటానని ఒప్పుకున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది ఈ తాతంగమంతా ఒక ఎత్తు అయితే అనుకోకుండా కొన్ని ప్రజా సంఘాలు యూనియన్ నేతలు బాధితులు వారి వారి నాయకులకు సంఘాలకు ఇచ్చిన సమాచారం మేరకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భ్రమరాంబికా దేవి అవినీతి అక్రమాలపై బహిరంగంగా విమర్శలు రావడంతో అందరిచూపు ఆమె పడింది ఒక మాజీ ప్రభుత్వ ఉపాధ్యాయుడు బిసి వర్గాలకు నేత గతంలో ఎమ్మెల్సీగా పోటీ చేసిన అభ్యర్థి పోతుల నాగరాజు గారు తనదైన శైలిలో పత్రికా విలేకరుల సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అవకతవకల విధానం పైన అతను ఏర్పాటు చేసుకున్న ఒక వ్యవస్థ ద్వారా సేకరించిన సమాచారం మేరకు కొన్ని విషయాలను బహిరంగంగా తెలియపరుస్తూ విలేకరుల సమక్షంలో సంవత్సరానికి 150 కోట్లు నుంచి 300 కోట్ల వరకు ఒక మాఫియా వ్యవస్థ వలె అనంతపురంలో అవినీతి జరుగుతున్నదని పత్రికా విలేకరుల సమక్షంలోబహిరంగంగా పోతుల నాగరాజు విమర్శలతో ఉలిక్కిపడిన అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది వేలాదిమంది గత ఏడాది కాలంగా తమతో ముక్కు పిండి లంచాల రూపంలో ఈ భ్రమరాంబిక దేవి మరియు కార్యాలయ సిబ్బంది గుమస్తాలు ఏవో గిరిజా మనోహర్ డిప్టేషన్ల విషయంలోనైతే నేమి ఇతరతా పనుల కోసం ఒక్కొక్కరితో లక్షలాది రూపాయలు తీసుకున్న విషయాలను చర్చించుకోవడం మొదలుపెట్టారు మరి ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ గారు ఆమె పైన ఏమి చర్యలు తీసుకుంటారో ఎలా విచారణ జరుపుతారు వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది అనంతపురం జిల్లాకు చెందిన ధర్మవరం శాసనసభ్యులైనా శ్రీ సత్య

7లో

## నియోజకవర్గం ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించాలి

పుట్టపర్తి, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

నియోజకవర్గ అభివృద్ధికి ఆర్థిక పురోగతికి సంబంధించిన ప్రణాళికలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారుల ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో లోని కోర్టు చాంబర్ నందు జిల్లాలోని శాసనసభ నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో పి జి ఆర్ ఎస్, హౌసింగ్ లేఅవుట్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ, నియోజకవర్గం అభివృద్ధిపై ప్రణాళికలు, నియోజకవర్గాలలో, వివిధ పాఠశాలల విలీనంపై, ఆర్ ఓ ఆర్, పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

నియోజకవర్గ దార్శనిక ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. నియోజకవర్గంలో ఉన్న వనరులను దృష్టిలో పెట్టుకుని, స్థానిక ప్రజాప్రతినిధులు సలహాలు తీసుకొని రాబోయే ఐదు సంవత్సరాలలో నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని తెలిపారు.

స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్ జి ఓ లతో సమన్వయం చేసుకుని నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించాలి

స్వర్ణాంధ్ర 2047 ఇప్పటికే జిల్లా కార్యాచరణ ప్రణాళికను రూపొందించిన డేటాను బుక్ చేసి, నియోజకవర్గ విజన్ ప్రణాళికను రూపొందించడానికి పుస్తకం ఆధారంగా డేటాను సిద్ధం చేసుకోండి

మీ మీ నియోజకవర్గ దార్శనిక కార్యాచరణ ప్రణాళిక లు అమలు చేయండి స్వర్ణాంధ్ర 2047 పది సూత్రాలు కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. వ్యవసాయం అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం, సేవారంగం తదితర రంగాలపై

వచ్చే వారం పిపిటి తో రావాలని అధికారులు ఆదేశించారు కార్యాచరణ ప్రణాళికను సరిగ్గా ప్లాన్ చేయడం మరియు కార్యాచరణ ప్రణాళికను అర్థం చేసుకోవడం. వృద్ధి రేటులో 15% సాధించడానికి ప్రణాళిక అమలు చేయాలని పేర్కొన్నారు.నియోజకవర్గ బృందంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, లు మరియు సంబంధిత డిజిటల్ అసిస్టెంట్ ఉంటారు. ఎన్టీఆర్ భరోసా



పెన్షన్ పంపిణీ కొరకు వారానికి ఒకసారి సంబంధిత నియోజకవర్గ ప్రత్యేక అధికారులు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించుకోవాలని ఆదేశించారు ఉదయం ఏడు గంటల సమయము నుండి పెన్షన్ పంపిణీ కార్యక్రమం త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. శాసనసభ నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రతిరోజు లేవట్లను సందర్శించాలని తెలిపారు. లేఔట్లలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఆర్డివోలు, హౌసింగ్ డిఈవోలు, ఎమ్మార్వోలు, హౌసింగ్ ఇంజనీర్లు, నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలని తెలిపారు, ఆర్డీవోలు సంబంధిత గృహ నిర్మాణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించుకోవాలని ఆదేశించారు.

అందరూ ఆర్ డీఓ ల తదుపరి సమావేశంలో అన్ని గృహ సమస్యలను జాబితాలో సమర్పించాలి.ఇంటి స్థలం డేటా కేటగిరీ వారీగా ప్రొఫార్మా డేటా సేకరించబడిందా లేదా అనేది. ఆర్ డీఓ లు షరతుల ఆధారంగా అన్ని డేటాను సరిగ్గా తనిఖీ చేసి ధ్రువీకరించాలి మరియు ఆ సమాచారం నియోజకవర్గాల వారీగా తదుపరి సమావేశానికి సమర్పించాలి.

కనెక్షన్ లేని గ్రామాల రోడ్లు బడ్జెట్ అంచనాలను సమర్పించాలి. మండలాలు మరియు నియోజకవర్గాల వారీగా అనుసంధానం లేని గ్రామ రోడ్ల సమాచారం మరియు ఆ సమాచార డేటాని గిరిజన సంక్షేమ అధికారికి అందజేయాలని తెలిపారు. గిరిజన సంక్షేమ అధికారి నిధులు కొరకు ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని ఆదేశించారు.

## జిల్లా త్వరిత చికిత్స కేంద్రం డి ఈ ఐ సి ను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్

అనంతపురం, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలో ఉన్న జిల్లా త్వరిత చికిత్స కేంద్రం డి ఈ ఐ సి నందు శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ సందర్శించారు. ఆయనకు ఆర్బిఎస్కే జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి నారాయణస్వామి, పీడియాట్రిషన్ డాక్టర్ శ్రీవిద్య, డి ఈ ఐ సి మేనేజర్ రజిత 0 నుండి 18 ఏళ్ల వయస్సు గల పిల్లలకు అందించే వైద్య సదుపాయాల గురించి వివరించారు. పుట్టుకతో లోపాలు గల చిన్నారులకు గుండె సమస్య, పెదవిచిలికా, వంకర పాదాలు, చెవి ,కంటి ,విటమిన్ మానసిక లోపాలు ఉన్న పిల్లలకు శిక్షణ పొందిన వైద్యులచే ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు.

అనంతరం న్యాయమూర్తి శ్రీ శివప్రసాద్ యాదవ్ జిల్లా జడ్జి గారు మాట్లాడుతూ లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో న్యాయవాదులు , పారా లీగల్ వాలంటీర్లు, ఆశా వర్కర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల చే టీములను ఏర్పాటు చేసి అనంతపురం జిల్లాలో ఫిబ్రవరి నెలలో ఇంటింటి సర్వే నిర్వహించి విభిన్న సామర్థ్యం గల పిల్లలు, చిన్న వయసులోనే ఆరోగ్య లోపాలు గల పిల్లలను గుర్తించి వారికి డి ఈ ఐ సి కేంద్రం నందు ఉ




చితముగా వైద్య సేవలు అందేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్కే ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి. నారాయణస్వామి, పీడియాట్రిషన్ డాక్టర్ శ్రీవిద్య , మేనేజర్ రజిత , మెడికల్ ఆఫీసర్ జగదీష్ నాయక్ , మరియు ఇతర డీఈఐసి సిబ్బంది పాల్గొన్నారు.

## శైలజానాథ్ చేరికతో సంబరాలు జరుపుకున్న శింగనమల వైసీపీ పార్టీ నాయకులు

శింగనమల, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ మాజీ పిసిసి అధ్యక్షుడు సాకే శైలజానాథ్ శుక్రవారం వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వైయస్సార్ పార్టీ శ్రేణులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను నిలదీయడానికి మరియు రాష్ట్ర ప్రజలకు మరియు రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందంటూ



విమర్శించారు. రాష్ట్ర ప్రజల తరఫున కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాలను ప్రశ్నిస్తూ ప్రజలకు అండగా ఉంటా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు పూల ప్రసాద్. నాగులగుడ్డం దాసర.వెంకటరమణ. వెంకటప్ప. శ్రీనివాసులు. బెస్త ఓబులేసు రామకృష్ణారెడ్డి ఆదినారాయణ రెడ్డి భాస్కర్ రెడ్డి శరత్ రెడ్డి. ఆది.పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్డీఏ కూటమి నాయకులు

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు, టిడిపి ముఖ్య నాయకులు దేవినేని ధర్మతేజ ఆహ్వానం మేరకు శుక్రవారం బెంగళూరులో జరిగిన దేవినేని ధర్మతేజ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన నాయకులు, మహిళలు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా కళ్యాణదుర్గం జనసేన నాయకులు, వీరమహిళలు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుని, దేవినేని ధర్మతేజని, అమిలినేని యశ్వంత్ ని స్వయంగా కలిసి నూతన గృహప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ గృహప్రవేశ కార్యక్రమానికి కళ్యాణదుర్గం నియోజకవర్గ



జనసేన పార్టీ నుండి జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్ , జనసేన నాయకులు గంగరాజు, రుహుల్ల, చంద్రమౌళి, హనుమంతరాయుడు, జనసేన వీరమహిళలు మమత, కల్పన హాజరయ్యారు.

## తమ భూమిలో అనుమతి లేకుండా వాటర్ షెడ్డు నిర్మిస్తున్నారని అడిగినందుకు భౌతిక దాడి చేసిన వాటర్ సెట్ చైర్మన్ వెంకటేష్

ఉరవకొండ, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల ముద్దులాపురం గ్రామంలో

ఎం. చంద్రయ్య భార్య ఎం. నాగలక్ష్మి వీరి సర్వే నంబర్ : 296/8 ఐదు ఎకరాల పొలంలో ఎటువంటి అనుమతి లేకుండా వాటర్ షెడ్డు నిర్మించారు. మా భూమిలో ఎటువంటి అనుమతి లేకుండా వాటర్ షెడ్ ఎందుకు నిర్మించారు అని అడిగినందుకు భౌతిక దాడికి పాల్పడిన వాటర్ షెడ్ చైర్మన్ వెంకటేష్. మరియు

పిఓ ఈశ్వరయ్య. వీరిద్దరూ కలిసి మీ భూమి కాదు అని లేనిపోని మాటలతో వాళ్ళని అనుమానించి అవమానించిచారు.



మాకు తెలియకుండా మా అనుమతి లేకుండా నిర్మించారు. అని ఆవేదన వ్యక్తం చేసిన ఎం చంద్రయ్య. భార్య నాగలక్ష్మి.. వీరికి వెంటనే తగిన న్యాయం చేయాలని తెలియజేశారు.

## రాయలచెరువులో ఎగ్మోర్, ధర్మవరం ఎక్స్ప్రెస్ రైళ్లను ఆపాలి



యాడికి, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

యాడికి మండల తెలుగుదేశం నాయకులు మరియు రాయలచెరువు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాయల చెరువుకు వచ్చిన రైల్వే డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తాను రాయలచెరువు రైల్వే స్టేషన్లో కలిసి ఎగ్మోర్ మరియు ధర్మవరం ఎక్స్ప్రెస్ రైళ్లను రాయల చెరువు రైల్వే స్టేషన్ లో స్టాపింగ్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య మాట్లాడుతూ రాయలచెరువులో ఎగ్మోర్, ధర్మవరం ఎక్స్ప్రెస్ రైళ్లకు స్టాపింగ్ ఏర్పాటు చేస్తే యాడికి మండలంలోని విద్యార్థులు, వ్యాపారస్తులకు ఇబ్బందులు లేకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సూరి, టిడిపి నాయకులు నాగమునిరెడ్డి, నెట్టికంఠయ్య, రహంతుల్లా, రమేష్, శ్రీకాంత్, ఇస్మాయిల్ పాల్గొన్నారు

## యాడికి వైసీపీ మండల కన్వీనర్ గా ఎం సంజీవ రాయుడు



యాడికి, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

యాడికి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా ఎం సంజీవ రాయుడు నియమితులయ్యారు. ఈ సందర్భంగా సంజీవ రాయుడు మాట్లాడుతూ యాడికి వైసిపి మండల కన్వీనర్ గా ఎంపిక చేసిన వైసిపి వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డికి, తాడపత్రి నియోజకవర్గ సమన్వయకర్త కేతిరెడ్డి పెద్దారెడ్డికి, యాడికి మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం, ప్రజా వ్యతిరేక విధానాల నిర్ణయాలపై రాజీలేని పోరాటం చేయడానికి మండల ప్రజలకు, వైసిపి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ప్రతి కార్యకర్త, నాయకుల సలహాలు సూచనల మేరకు కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో కూటమి ప్రభుత్వంపై ప్రజల పక్షాన న్యాయపోరాటానికి సంసిద్ధంగా ఉంటానని తెలిపారు

## శింగనమల మండల లేభివృద్ధి అధికారి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



శింగనమల, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

శింగనమల మండలం ఎంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్ శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శింగనమల మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీఓ భాస్కర్ కలిసిన వారిలో టిడిపి మండల నాయకుడు గోరంట్ల మారుతి నాయుడు, మాసూలు చంద్రమోహన్, ఉల్లికల్లు రంగారెడ్డి,సి వెంకటేశు,మొండిపోగుల ఎర్రిస్వామి,మదిరేపల్లి రమణ, జడేజా, నన్నే, లోలూరు ఓబులేసు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

## శీ సంగమేశ్వర దేవస్థానం నందు నందిని వివాహానికి వ హాజరై న తెదేపా నాయకులు



కూడేరు, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని కూడేరు తెలుగుదేశం పార్టీ జిల్లా మండల నాయకులు శుక్రవారం రోజున మండల కేంద్రంలోని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయము నందు కూడేరు గ్రామనికి చెందిన అచ్చుక్కగారి సంగమేష్ కూతురు, పెళ్లి కుమార్తె నందని వివాహమునకు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకకు తెలుగుదేశం పార్టీ శ్రీధర్ చౌదరి మండల కన్వీనర్ మండల కన్వీనర్ చోళసముద్రం మురళి,పుట్టానరేష్,కూడేరు టీడీపీ నాయకులు నారాయణ స్వామి,ముని, దాసరిరమేష్,రాముడు,తదితరులు పెద్ద ఎత్తున వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.




## వైయస్సార్సీపీ మండల అధ్యక్షుల నియామకం..



పామిడి, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

వైయస్సార్సీపి పార్టీ నీ మరింత బలోపేతం చేసేందుకు పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ అభివృద్ధి కొరకై క్షేత్రస్థాయిలో పనిచేస్తూఉన్నటువంటి సమర్థవంతమైన నాయకులను మండల కన్వీనర్లుగా నియమించడం జరిగింది. పార్టీలో నూతన ఉత్తేజం తీసుకొచ్చేందుకు మండల కన్వీనర్లుగా బాధ్యతలను అప్పగించడం జరిగింది. మండల కన్వీనర్ల నియామకంలోనూ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ సామాజిక న్యాయం పాటించారు. అన్ని వర్గాల నాయకులకు చోటు కల్పించారు. గుంతకల్లు నియోజకవర్గం పామిడి నగర పంచాయతీ అధ్యక్షుడిగా నగూరు ఈశ్వర్ రెడ్డి, పామిడి రూరల్ అధ్యక్షుడిగా రమావత్ రామకృష్ణ నాయక్ ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైనటువంటి అధ్యక్షులు మాట్లాడుతూ వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, గుంతకల్లు మాజీ శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డికి, గుత్తి మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. మాపై నమ్మకం ఉంచి ఈ అధ్యక్ష పదవిని నియమించినందుకు పార్టీ బలోపేతానికి అన్ని వేళల క్షేత్రస్థాయిలో పనిచేస్తామని ఈ సందర్భంగా తెలపడం జరిగింది..

## రైతు అనుమతి లేకుండా చెక్ డ్యామ్ నిర్మాణం



కూడేరు, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

జిల్లా వ్యాప్తంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా నిర్మిస్తున్నటువంటి చెక్ డ్యాములను ఏ గ్రామంలో అయినా కూడా రైతులకు నీటి వనరుల లభ్యత మరియు భూగర్భ జలాలను పెంచేందుకు వాటర్ షెడ్ గ్రామాలలో ఆయా గ్రామ రైతుల అనుమతితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి వాటర్ షెడ్ ద్వారా ఎలాంటి ఉపయోగాలు ఉంటాయి అనే వాటిపై పూర్తిగా ఆయా గ్రామ రైతులతో చర్చించి చెక్ డ్యామ్ లను నిర్మించాల్సి ఉంటుంది. కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోనే ముద్దలాపురం గ్రామంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా నిర్మిస్తున్న చెక్ డ్యామ్ ను సర్వేనెంబర్ 296–7 లో రైతు పొలంలో రైతు అనుమతి లేకుండా నిర్మించడం జరుగుతోందని సంబంధిత అధికారి పి ఓ కు సమాచారం ఇచ్చిన పివో స్పందించకపోవడంతో చెక్ డ్యామ్ నిర్మాణాన్ని రైతు అనుమతి లేకుండా ఎలా నిర్మిస్తారని అని ప్రశ్నించినందుకు సర్వేనెంబర్ నీది కాదు అని రైతుపైనే చైర్మన్ ఎదురు ప్రశ్నల వర్షం కురిపించడంతో అర్థం కాని పరిస్థితిలో దీనిపై చెక్ డ్యామ్ కు సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని రైతులు వాపోయారు.

## జండా ఆవిష్కరణ ఉల్లంఘనా చర్యలు తీసుకోండి. నాడు ఎంపీ తలారి రంగయ్య.. నేడు ఇద్దరూ రెవెన్యూ



ఉరవకొండ, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇద్దరు రెవెన్యూ అధికారులు చెప్పులు ధరించి జండా ఆవిష్కరణ ఉల్లంఘనా చర్యలకు పాల్పడ్డారు. జాతీయ జెండా ఆవిష్కరణ సందర్భంలో చెప్పులు బూట్లు ధరించకూడదని కనీసం నియమ నిబంధనలకు వారు తూట్లు పొడిచి అగౌరవానికి పాల్పడ్డారు.

అనంతపురం జిల్లా బొమ్మనహళ్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. తాసిల్దార్ జెండా ఆవిష్కరణ చేశారు. ఆవిష్కరణ సందర్భంగా ఆయన బూట్లు విడిచి జెండా ఆవిష్కరించగా, కిందిస్థాయి ఇద్దరు అధికారులు మాత్రం చెప్పులు బూట్లు వేసుకుని పాల్గొన్నారు.



గతంలో అనంతపురం ఎంపీ తలారి రంగయ్య ఆగస్టు 15న జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తన గుండెల మీద జాతీయ జెండాను తిరగేసి ధరించినప్పుడు మన జన ప్రగతి ఖండించింది. అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఎగరవేసే సమయంలో ఆవిష్కరించే సమయంలో చెప్పులు బూట్లు ధరించకూడదని కనీస నియమాన్ని ఉల్లంఘించిన రెవిన్యూ అధికారులపై ఉల్లంఘనా చర్యలు చేపట్టి భవిష్యత్తులో ఇలాంటి పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టి దేశభక్తిని చాటుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే దగ్గుపాటికి అహ్వానం



అనంతపురం, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

అనంతపురం నగరంలోని మొదటి రోడ్డు శివాలయంలో జరగనున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను ఆహ్వానించారు. ఆలయ ఈఓ రమేష్, ప్రధాన అర్చకుడు, భక్తులు నరేంద్ర చౌదరి, దాడి శ్రీనివాస్ చౌదరిలతో పాటు పలువురు భక్తులు ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిశారు. అర్బన్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేని కలిసి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన క్యాలండర్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆవిష్కరించారు. ఏ రోజు ఏ ఉత్సవం ఉంటుందని ఎమ్మెల్యే తెలుసుకున్నారు. 19వ తేది నుంచి మార్చి ఒకటవ తేది వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఉంటాయని వారు వివరించారు. మహాశివరాత్రి నుంచి శ్రీ శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా సాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ స్వామివారి ఉత్సవాలకు తనకు ఆహ్వానం రావడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. నగర ప్రజలపై శ్రీకాశీవిశ్వేశ్వర కోదండరాముని ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి నాయకులు దాడి మల్లికార్జున, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు

## హిమ బిందు ఐ టెస్టింగ్ సెంటర్ ప్రారంభోత్సవంలో పరిటాల శ్రీరామ్





ఉరవకొండ , ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

జనాభా రోజు రోజుకీ పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రైవేటు ఆసుపత్రుల సేవలు కూడా చాలా అవసరం అని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హిమ బిందు ఐ టెస్టింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, వైద్యులు పాల్గొన్నారు. టెస్టింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వాటిని పరిశీలించారు. వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల వారు ప్రజల్ని వ్యాపార కోణంలో చూడవద్దన్నారు. డబ్బు ముఖ్యమే అయినప్పటికీ వైద్యులు సేవా భావంతో ఉండాలని ఆయన సూచించారు. కంటి చూపు విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు సెల్ ఫోన్లకు అలవాటు పడి.. కంటి చూపు దెబ్బతినేలా చేసుకుంటున్నారని ఈ విషయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీరామ్ అన్నారు...

## బీసీ సంక్షేమ శాఖ మంత్రిశ్రీమతి సవితకు నాయి బ్రాహ్మణ సమస్యలపై వినతి పత్రం



శింగనమల, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

విజయవాడలోని బిసి సంక్షేమ భవన్లో ఏర్పాటు చేసిన బిసి కులాల కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ అవగాహన సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి సవిత నాయి బ్రాహ్మణ సమస్యలపై వినతి పత్రం అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం డైరెక్టర్లు ఎం ఆదినారాయణ, పి.విజయ్ కుమార్, కొలవలి వేణుగోపాల్ కడియాల కొండన్న, మద్దిరాల గంగాధర్, నాగరాజు, లంక రత్నారావు, నీడమనూరు రమేష్, మున్నంగి శేషగిర రావు, రమేష్, నూకరాజు తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజుజుని ఎంపీల బృందంతో కలిసిన అంబికా లక్ష్మీనారాయణ



అనంతపురం, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

అనంతపురం యమ్. పి. అంబికా లక్ష్మీనారాయణ ఈరోజు కేంద్ర భారత పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజుజుని ఎంపీల బృందంతో కలిసి, మన అనంతపురం జిల్లాకు సంబంధించిన కీలక సమస్యలను వివరించిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా దేశంలో అత్యల్ప వర్షపాతం నమోదయ్యే రెండో జిల్లా అనంతపురం కావడంతో, ప్రత్యేక ప్యాకేజీ మంజూరు చేయాలని, అలాగే ఈ అంశాన్ని పార్లమెంట్లో చర్చించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసిన ఎంపీ. అంబికా లక్ష్మి నారాయణ ఇతర కేంద్ర మంత్రులు పాలుగోన్నారు.

## శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో జెసి కుటుంబం



తాడిపత్రి, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

నేడు శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో జెసి కుటుంబం ఆధ్వర్యంలో భ్రమరాంబిక అమ్మవారికి బంగారు తాబేలు మరియు బంగారు పళ్ళెం ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి జెసి దివాకర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే , మునిసిపల్ ఛైర్మన్ శ్రీ జెసి ప్రభాకర్ రెడ్డి దంపతులు , జెసి పవన్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి దంపతులు మరియు మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు అనుచరులతో పాల్గొన్నారు

## నులిపురుగుల నివారణ దినోత్సవ గోడపత్రికలు ఆవిష్కరణ



ఉరవకొండ, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల ముద్దులాపురం గ్రామంలో ఎం. చంద్రయ్య భార్య ఎం. నాగలక్ష్మి వీరి సర్వే నంబర్ : 296/8 ఐదు ఎకరాల పొలంలో ఎటువంటి అనుమతి లేకుండా వాటర్ షెడ్డు నిర్మించారు. మా భూమిలో ఎటువంటి అనుమతి లేకుండా వాటర్ షెడ్ ఎందుకు నిర్మించారు అని అడిగినందుకు భౌతిక దాడికి పాల్పడిన వాటర్ షెడ్ చైర్మన్ వెంకటేష్. మరియు

పిఓ ఈశ్వరయ్య. వీరిద్దరూ కలిసి మీ భూమి కాదు అని లేనిపోని మాటలతో వాళ్ళని అనుమానించి అవమానించిచారు. మాకు తెలియకుండా మా అనుమతి లేకుండా నిర్మించారు. అని ఆవేదన వ్యక్తం చేసిన ఎం చంద్రయ్య. భార్య నాగలక్ష్మి.. వీరికి వెంటనే తగిన న్యాయం చేయాలని తెలియజేశారు.



## జగనన్న కాలనీ నూతన ఆలయంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట..



పామిడి, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

పామిడి పట్టణంలోని జగనన్న కాలనీ నందు నూతనంగా నిర్మించినటువంటి ఆలయంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఉత్సవమును ఘనంగా నిర్వహించడం జరిగింది. నూతన ఆలయంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టను పురోహితుడు మహాదేవయ్య శాస్త్రి బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జగనన్న కాలనీవాసులు మాట్లాడుతూ గురు శుక్రవారాల్లో గణపతి గంగా గో పూజలు మరియు యాగశాల హెూమాలు విగ్రహ జల ధాన్య షయ్యదివాసాలు అమ్మవారి మూలమంత్ర జపహెూమాలు ప్రతిష్ట జరపడం జరిగింది. అంతేకాకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జగనన్న కాలనీలో మొట్టమొదటగా నిర్మించినటువంటి దేవాలయంగా కాలనీవాసులు తెలపడం జరిగింది..

## పామిడి దత్త పాదుక క్షేత్రంలో నవగ్రహ విగ్రహ ప్రతిష్ట..



పామిడి, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

పామిడి పట్టణంలోని అనఘాత్రేయ దత్త పాదుక క్షేత్రం దత్తాత్రేయ గుడి లో నూతనంగా తయారు చేయించిన నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మైసూరు దత్త పీఠం పురోహితుల బృందం ఆధ్వర్యంలో కలశ స్థాపన మండపారాధన నవగ్రహ మూల మంత్ర జపములు, హెూమములు నిర్వహించడం జరిగింది. మైసూర్ దత్త పీఠం పురోహితులు శంకర దత్త శర్మ బృందం చే రెండు రోజుల పాటు కలశ స్థాపన, మండప ఆరాధన, నవగ్రహ మూల మంత్ర జపములు, హెూమములు నిర్వహించారు. నవగ్రహ వాహనాలు, సతీమణులతో సహా నూతన విగ్రహాలు చేయుంచడం ఇక్కడ ప్రత్యేకత అని తెలిపారు..

## అనంతపురంలో భూకబ్జాలకు కేరాఫ్ అడ్రస్ గా రాజకీయ పార్టీ ముసుగులో దళిత సంఘం నాయకులు




అనంతపురం, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)అనంతపురం పట్టణంలో పేద ప్రజల భూములను ఆక్రమించుకుంటున్న. రాజకీయ పార్టీ ముసుగులో దళిత సంఘం నాయకులు. పార్టీ పేరును అడ్డం పెట్టుకుని దళిత సంఘం నాయకులు. పేద ప్రజలకు భయాందోళనకు గురి చేస్తున్న. దళిత సంఘం నాయకులు.. పేద ప్రజల భూములను ఆక్రమించుకోవడం ఎంతవరకు న్యాయమని ఈ విషయం స్థానిక ప్రజల్లో చర్చినీయంగా మారింది..

దళిత సంఘం. నాయకులు పార్టీని అడ్డం పెట్టుకొని ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నట్లు. సమాచారం.

దళిత సంఘం నాయకులు పార్టీ పేరును అడ్డుపెట్టుకొని మరోపక్క పేద ప్రజల భూములు ఎక్కడైతే ఉన్నాయో ఆ భూములను సైతం ఆక్రమించుకుంటున్నారని స్థానిక ప్రజల్లో ఈ విషయం చర్చనీయంగా మారింది. పార్టీ నాయకులను. అనుసంధానంగా చేసుకొని పార్టీ ముసుగులో దళిత సంఘాల పేరుతో మరికొందరు నాయకులు. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని అక్కడ ఉన్నటువంటి ప్రజలు వాపోయారు.. పేద ప్రజల భూములను అక్రమంగా ఆక్రమించుకుంటున్న. ఈ విషయం పైన అధికారులు ఎందుకు పట్టించుకోలేదు అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. మరి రాజకీయ పార్టీ ముసుగులో దళిత సంఘం నాయకులు పలు ఎన్నోచోట్ల పేద భూములను వంక భూములలో ఆక్రమించుకొని ఏకంగా గుడిసెలు వేయడం జరిగిందని. వాటన్నిటి పైన ఇప్పటికైనా ఉన్నత జిల్లా కలెక్టర్ రెవెన్యూ డిపార్ట్మెంట్ జాయింట్ కలెక్టర్ అధికారులు స్పందించి చర్యలు తీసుకొని పేద ప్రజల భూములలో కాపాడాలని స్థానిక ప్రజల్లు వాపోతున్నారు..




## సంస్కృతి,సాంప్రదాయాలకు కేరాఫ్ రూపా నాయక్ తండ -స్పెయిన్ దేశస్తులు లకు ఘన స్వాగతం పలికిన బంజారా లు





ఉరవకొండ, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

సింధు నాగరికత నుంచి సంక్రమించిన సంస్కృతి సాంప్రదాయాలు లను కనుమరుగు కాకుండా కాపాడుకుంటూ నేటి తరానికి ఆదర్శంగా రూపా నాయక్ తండా నిలుస్తుందని స్పెయిన్ దేశస్తులు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు గురువారం రాత్రి వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండా గ్రామానికి సందర్శించారు వారి వెంట ఆర్డిటి రీజనల్ డైరెక్టర్ కృష్ణవేణి ఏరియా టీమ్ లీడర్ వర కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా బంజారా సంఘం జాతీయ నేత ఆర్ డి టి సంస్థ డైరెక్టర్ ఎస్.కె కేశవ నాయక్ బంజారా సంఘం నాయకులు దాసు నాయక్ నేతృత్వంలో స్పెయిన్ దేశస్తులకు బంజారా లు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు తండాను కలియతిరిగారు ఈ సందర్భంగా బంజారా మహిళల నృత్యాలు పురుషుల డాలు తల్వార్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి తండా స్థాపకుడు రూప నాయక్ కు మాఘమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజా కార్యక్రమంలో స్పెయిన్ దేశస్తులు పాల్గొని రూపా నాయక్ యొక్క జీవిత చరిత్ర బంజారా సమాజానికి ఆయన చేసిన సేవలు బంజారాల అక్షరాస్యతకు ఆయన యొక్క శ్రమను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో నంగరేయర్ నాయక్ ఎస్ కే సుబ్రహ్మణ్యం నాయక్ డావో ఉమాపతి నాయక్ కారు భారీ ఊదా నాయక్ టాక్రియా నాయక్ ఆధ్వర్యంలో బంజారా లు నిర్వహించుకునే అతి కీలకమైన పండుగ హెూలీ గురించి వివరిస్తూ తీజ్ యొక్క పవిత్రత గురించి వివరించారు కార్యక్రమంలో ఆర్డిటి పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత స్థాయి ఉద్యోగంలో రాణిస్తున్న ఉద్యోగులు మండల విద్యాశాఖ అధికారి వి లింగా నాయక్ రమావత్ రామచంద్రనాయక్ కె సక్రియ నాయక్ రిటైర్డ్ రైల్వే ఉద్యోగులు బంజారా సంఘం మహిళా ప్రతినిధులు సత్యభామబాయి కె నిర్మల బాయి మాజీ సర్పంచ్ ఎం రామకాబాయి సి డి సి అధ్యక్షులు పి వల్యానాయక్ డాక్య నాయక్ గోవిందు నాయక్ దేవులా నాయక్ ఎస్ ఎర్రి స్వామి నాయక్ డి. గోపాల్ నాయక్ రమావత్ తొలిచా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి



ఉరవకొండ, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం పట్టణం గురుకుల పాఠశాల ఆవరణంలో హరితదివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు,బి. మోహన్ నాయక్ విద్యార్థుల తో కలిసి సమావేశం నిర్వంచారు బి. మోహన్ నాయక్ మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు కాలం నుంచి వాల్మీకులను ఎస్టీ జాబితాల్లో చేర్చాలనే నిర్ణయాన్ని ప్రక్కన పెట్టి ముందు మీరు ప్రజలకిచ్చిన హామీల వెరవేర్చాలని ప్రజలకు సంక్షేమ పథకాలు, విద్యార్థులకు, తల్లికి వందనం, వసతిదీవెన, విద్యా దీవేన ఫీజురింబర్ మెంట్ విద్యార్థులకు అందక విద్యార్థుల చదువులు ఆగిపోతున్నాయి గిరిజన గురుకులాలు, హాస్టల్స్. పాఠశాలలు కొత్త భవనాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు, మహిళలు, బాలికల పై రోజు రోజుకు, లైంగిక, అత్యాచారాలు, మిస్సింగ్, కేసులు పెరిగిపోతు వాటిపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోవాలని స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు చానా వరకు గిరిజన తండాల్లోని సరైన సౌకర్యాలు లేక కొంతమంది అడుగులో నివసించు ఇప్పుడు కూడా తండాలకి సరైన వసతులుగానే ఉపాధిగా ఉద్యోగోలు, లేక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు డిమాండ్ చేశారు పక్షంలో పెద్ద ఎత్తున గిరిజనులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కూటమి ప్రభుత్వం హెచ్చరించారు ఈ కార్యక్రమంలో హరికృష్ణ ధరణి రమణ రామంజి భాస్కర్ సుంకన్న నాయక్ మణికంఠ నాయక్ మంజనాథ్ భాస్కర్ రామునాయక్ చంటి నాయక్ పాల్లోన్నారు

## మానవ జీవితం ఆధ్యాత్మికతతో ముడిపడింది




ఉరవకొండ, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

ఆధ్యాత్మిక తో మనిషి జీవితం ముడిపడి ఉంది బంజారాల జీవితాలలో వెలుగు నింపి గుర్తింపు గడించి పూజలందుకుంటున్న ఆరాధ్య దైవం రూపా సంగ్ భంగి హేమ సంగ్ కసనా సంగ్ మహనీయుల చిత్రపటాలను పురవీధులలో ప్రదర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు సమాజంలో జీవ రాశుల తో మొదలుకొని ప్రతి ఒక్కరికి మేలు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## ఘనంగా ప్రజా కవచం దినపత్రిక 3వ వార్షికోత్సవ వేడుకలు...



ఉరవకొండ , ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

వజ్రకరూరు మండల పరిధిలోని చాబాల గ్రామంలో ప్రజాక కవచం దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సూఫీ కరీం ఆధ్యర్యంలో పత్రిక 3వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మల్లెల జగదీశ్,తెదేపా మాజీ సర్పంచ్ చాకలి ఎర్రీస్వామి హాజరయ్యారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా కవచం దినపత్రికలో ప్రచురించే వార్తలకు మంచి ఆదరణ లభిస్తోందని నిజాలు నిర్భయంగా ప్రచురించ గల పత్రిక ఇలాంటి వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని పత్రిక విలేఖరిని కొనియాడారు

ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు ఈశ్వరయ్య, లింగమూర్తి,స్టోర్ డీలర్ నరసింహులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు తలారి చెన్నప్ప,మేక నాగరాజు,మానవ హక్కుల సంఘం నాయకులు ముల్లా టైలర్ లాలుసాబ్,నరసింహులు,(ఎన్.ఆర్)నాగరాజు(బంగారు)గ్రామ మహిళా నాయకులు సార,రాజమ్మ తదితరులు పాల్గొన్నారు




## డిప్యూటీ తహసిల్దారు సోమ శేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన తాడిపత్రి తహసిల్దారు కార్యాలయం సిబ్బంది





తాడిపత్రి, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

ఈరోజు ఉదయం తాడిపత్రి పట్టణ తహసిల్దారు కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న సోమశేఖర్ రెడ్డిని సత్కరించి, అభినందనలు తెలియజేసిన ఆర్.ఐ, వి ఆర్. వో, వి. ఆర్. ఏ మరియు తాహసిల్దారు కార్యాలయం సిబ్బంది. ఆంధ్ర ప్రదేశ్ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ కి చేసిన సర్వీస్ కు గుర్తింపు గా ఎపిఆర్ఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మరియు జనరల్ సెక్రెటరీ రాంశెట్టి వెంకట రాజేష్ ఆధ్వర్యంలో అవార్డ్ ఆఫ్ అప్రిసియెషన్ ను రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి సత్యగాని ప్రసాద్ చేతుల మీదగా ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ నందు తాడిపత్రి డిప్యూటీ తాహసిల్దారు సోమశేఖర్ రెడ్డి అవార్డ్ ఆఫ్ అప్రిసియేషన్ ను అందుకోవడం జరిగింది. తాడిపత్రి తాహసిల్దారు కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న సోమశేఖర్ రెడ్డి అవార్డ్ ఆఫ్ అప్రిసియేషన్ ను స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం తాడిపత్రి తాహసిల్దారు కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందనాలు తెలియజేసిన ఆర్.ఐ, వి.ఆర్. ఓ, వి ఆర్. ఏ, మరియు కార్యాలయ సిబ్బంది. అనంతపురం జిల్లాకు అవకాశం ఇచ్చిన బొప్పారాజు వెంకటేశ్వర్లు జనరల్ సెక్రెటరీ రాంశెట్టి వెంకట రాజేష్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు తాడిపత్రి మరియు తాడిపత్రి మండల పరిధిలో పనిచేయుచున్న ఆర్ఐలు, వీఆర్వోలు ఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు

## సత్య సాయి కాలనీలో తాగునీటి కోసం ఎదురుచూపు

- స్వపక్ష , విపక్ష పోరులో ఆగిన తాగునీటి సరఫరా
- ముందుకు అడుగు వేయలేని ఆర్డబ్ల్యూఎస్
- కాలనీ వాసుల దాహార్తిని తీర్చేదెవరు..?



కూడేరు, ఫిబ్రవరి7 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రం లో సత్యసాయి కాలనీవాసులు గత కొన్ని రోజులుగా తాగునీరు లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఎండాకాలం వచ్చిందంటే చాలు సత్య సాయి కాలనీలో నీటి ఎద్దడితో తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారు.గత కొన్ని సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి పునరావృతం అవుతున్నట్లు కాలనీవాసులు వాపోతున్నారు , జల జీవన్ మిషన్ పేరుతో నీటి ఎద్దడి ఏర్పడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ఇంటింటికి కొళాయిను ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తే ప్రస్తుతం అధికార పక్షం, ప్రతిపక్షం ఆధిపత్య పోరుతో తాగునీటి సరఫరా ఆగిపోయినట్టు సమాచారం, ఇదిలా ఉండగా కాలనీలో మాత్రం త్రాగునీరు లేక అయోమయ పరిస్థితి నెలకొంది. ఎండాకాలంలో ఎక్కడా కూడా నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందు జాగ్రత్త వహించాలన్న ఉన్నతాధికారుల ఆదేశాల మాత్రం తుస-స్సమన్నాయి. నీటి ఎద్దడి పై ఉన్నత అధికారులు ఎన్ని సమావేశాలు నిర్వహించిన అధికారపక్షం , ప్రతిపక్షం ఆధిపత్య పోరు నడుమ ఆర్డబ్ల్యూఎస్ మాత్రం ప్రజా క్షేత్రంలో కనబడకుండా ముందు కు అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు మాత్రం అంటి ముట్టున్నట్లు వ్యవహరిస్తున్నా తీరు కాలనీవాసులను ఆగ్రహానికి గురి చేస్తోంది, ప్రజల దాహార్తి తీర్చాల్సిన అధికారులు ప్రజా ప్రతినిధులు నిద్రావస్థలో ఉన్నట్లు తెలుస్తోంది, మరి కాలనీవాసుల దాహార్తిని తీర్చేది ఎవరో వేచి చూడాలి

## వైద్య ఆరోగ్యశాఖకు అవినీతి జబ్బు

ఐదవ పేజి తరువాయి

కుమార్ యాదవ్ గారు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులుగా ప్రాతినిత్యం వహిస్తుండడంతో ఇంతటి అవినీతి మరక అనంతపురం జిల్లాలో అంటుకుంటుంటే చర్యలు తీసుకోకపోతే సమాజానికి ఏమి మెసేజ్ వెళుతుందో ఎదురు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది అనంతపురం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులకు ఈ విషయాల పట్టవా అని మేధావులు నిజాయితీపరులు వివిధ సంఘాల ప్రతినిధులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆశ్చర్య పోవడం వారివంతయింది ఒక్క అనంతపురం జిల్లాలోనే కోట్లాది రూపాయల అవినీతి జరుగుతున్నదంటే రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలలో ఇంకెంత జరుగుతున్నదో ఈ డబ్బులన్నీ పేద ప్రజల సంక్షేమం కోసం ఖర్చు పెడితే ఎలా ఉంటుందో ప్రజలను ముక్కుపిండి వేలాది రూపాయల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేటు నర్సింగ్ హెూమ్ యజమానులకు పైన అజమాయిసీ చేసే వ్యవస్థ పడితే అవినీతికి ఆస్కారం లేకుండా పరిపాలన సాగిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు గారి ఆకాంక్షలకు ఇది విరుద్ధం కాదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు

AP 4PG 08 02 2025 SATURDAY qxp_Layout 1 07-02-2025 10:18 PM Page 4



# 'కాలేజ్ రోజుల్లోనే అలా పిలిచేవారు..': నేషనల్ క్రష్ ట్యాగ్‌పై రష్మిక షాకింగ్ కామెంట్స్





రష్మిక మందాన.. ఈ అమ్మడు గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఈ కన్నడ బ్యూటీ టాలీవుడ్ లో వరుస విషయాలను అందుకుని స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. ఇక అల్లు అర్జున్– సుకుమార్ క్రేజీ కాంబోలో తెరకెక్కిన 'పుష్ప' సినిమాతో 'నేషనల్ క్రష్' గా మారింది. ఈ సినిమాతో రష్మిక వర్డల్ వైడ్ ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. తన అందం, అభినయంతో కోట్లాది మంది ఫ్యాన్స్ ను సొంతం చేసుకుంది రష్మిక. ఇటీవల బాలీవుడ్ లో అడుగుపెట్టి ఈ బ్యూటీ దుమ్మురేపుతోంది. నేషనల్ క్రష్ ట్యాగ్ గురించి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో నటి రష్మిక మందన్న ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

నేషనల్ క్రష్ రష్మిక 'ఛావా' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా నటించింది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించగా.. ఈ సినిమాను దివ్యంజలి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దినేష్ విజయన్ నిర్మిస్తున్నారు. ఈ మూవీలో శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన సతీమణి యేసుబాయి పాత్రలో రష్మిక నటించారు. ఈ సినిమాలో అక్షయ్ ఖన్నా, అశుతోష్ రాణా, దివ్య దత్తా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అయితే ఈ సినిమా వర్డల్ వైడ్ గా ఫిబ్రవరి 14న ఇది విడుదల కానుంది.

ఇవే కాకుండా రష్మిక చేతులో 'సికిందర్'అనే బాలీవుడ్ మూవీ కూడా ఉంది. ఈ సినిమాకు ఎ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ కండాల వీరుడు సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ త్వరలో పూర్తికాబోతుంది. షెడ్యూల్ ప్రకారం ఈసినిమా మార్చిలో విడుదల కానుంది. ఇలా భారీ బడ్జెట్, మల్టీ స్టారర్ మూవీలో రష్మికకు బాలీవుడ్ లో మరో భారీ అవకాశం లభించింది. అంతే కాకుండా.. 'కుబేర', 'సికందర్', 'థామా', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'రెయిన్ బో' సినిమాల్లో రష్మిక యాక్ట్ చేస్తున్నారు.

రష్మిక తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ నేషనల్ క్రష్ ట్యాగ్‌ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వయసుతో సంబంధం లేకుండా తాను ఇప్పుడు అందరి ప్రేమాభిమనాలు సొంతం చేసుకుంటున్నానని పేర్కొంది. మూవీ లవర్స్ నుంచి ప్రేమను అందుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ ప్రత్యేక ఇంటర్వ్యూలో రష్మిక మందన్నా మాట్లాడుతూ.. "నేషనల్ క్రష్ టైటిల్ తన మొదటి సినిమా కిరిక్ పార్టీ (2016) తో ప్రారంభమైంది. అంతకంటే ముందు, కాలేజ్ రోజుల్లో నేను చాలా మందికి క్రష్‌ని, తరువాత అది కర్ణాటక క్రష్‌గా, చివరికి నేషనల్ క్రష్‌గా మారాను. ఈ రోజు ప్రేక్షకులందరూ నన్ను అమితంగా ఇష్టపడటం చూస్తుంటే 'నేషనల్ క్రష్' అనే దశ నుంచి ముందుకు వచ్చినట్లు ఉంది' అంటూ ఆసక్తికర కామెంట్స్ చేసింది.

ఇప్పుడు తాను ప్రేక్షకుల అందరిలో గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాననీ, నేషనల్ వైడ్ గా ఇలా గుర్తింపు పొందడం తనాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తుందని పేర్కొంది. అలాగే.. ప్రేక్షకుల జీవితాల్లో భాగమైపోయాననిపిస్తుందని రష్మిక ఆనందం వ్యక్తం చేశారు. అలాగే.. యేసు బాయి పాత్ర చేయడం చాలా ప్రత్యేకమైన అనుభూతి అని, తొలుత ఈ అవకాశం వచ్చినప్పుడు ఆశ్చర్యపోయానని చెప్పారు. ఇలాంటి పాత్ర చేయడం జీవితాంతం గుర్తిండిపోతోందంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది.




## బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్‌పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# ఆమె కోసం నిరాహార దీక్ష చేస్తా.. దారుణంగా అన్యాయం అంటూ నరేష్ సంచలన వ్యాఖ్యలు



సినీ పరిశ్రమలో సుదీర్ఘకాలం నటుడిగా, నిర్మాతగా కొనసాగుతున్న వారిలో సర్ వీకే నరేష్ ఒకరు. ఆయన తెలుగు సినిమా పరిశ్రమలో 52 ఏళ్లు పూర్తి చేసుకొన్నారు. అంతేకాకుండా జనవరి 20వ తేదీ ఆయన పుట్టిన రోజు. ఈ సందర్భంగా తన తన జీవిత భాగస్వామి పవిత్రా లోకేష్‌తో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తన తల్లి విజయ నిర్మల గారికి, తెలుగు ప్రముఖులకు జరుగుతున్న అన్యాయం గురించి గళమెత్తారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ..

మా అమ్మ విజయనిర్మల అని కాదు. ఇండస్ట్రీలో చాలా మంది గొప్ప వాళ్లకు పద్మ అవార్డులు రాలేదు. పద్మ అవార్డుకు అర్హులైన వారిలో వరల్డ్‌లో మోస్ట్ డిజైరబుల్ పర్సన్ మా అమ్మ అని గొప్పగా చెప్పుకొంటాను. ఎందుకంటే ఆమె ఓ మహిళ డైరెక్టర్‌గా 46 సినిమాలకు దర్శకత్వం వహించారు. అయినా ఆమెకు పద్మ పురస్కారం రాకపోవడం చాలా బాధాకరం. కొంత బాధతో ఆగ్రహంతో చెబుతున్నాను. నా తల్లి బతికి ఉన్న సమయంలో ఆమెకు ఇష్టం లేకపోయినా ఢిల్లీ వరకు క్యాంపెయిన్ చేశాను. కానీ ఫలితం లేకపోయింది అని వీకే నరేష్ అన్నారు.

ఒక తెలుగు మహిళగా పద్మ అవార్డుకు అర్హత ఉందని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా స్వయంగా రికమండేషన్ పంపించారు. కాబోతే అక్కడికి వెళ్లినప్పుడు.. కొన్ని అదృశ్య శక్తులు మాకు వ్యతిరేకంగా పనిచేశాయి. వారి గురించి, ఆ వివాదాస్పద అంశాల గురించి నేను మాట్లాడను. బీజేపీ వచ్చిన తర్వాత పద్మ అవార్డులను అర్హత ఇవ్వడంలో ఖచ్చితంగా మార్పు కనిపిస్తున్నది. ఈ పరిస్థితుల్లో మరోసారి మా అమ్మకు పద్మ అవార్డు కోసం సిఫారసు చేస్తాను అని ఆయన తెలిపారు.

తెలుగు వారికి పద్మ అవార్డుల్లో అన్యాయం జరుగుతున్నది నిజమే. ఢిల్లీ లెవెల్స్ అవార్డులను ప్రభావితం చేసే వ్యక్తులు చాలా మంది ఉన్నారు. అంతేందుకు ఎన్టీఆర్‌కు భారత రత్న రాలేదు. తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన వ్యక్తికే గుర్తింపు లేదు. తెలుగు వారెందరికో ఈ అవార్డులు రాలేదు. ఎన్టీఆర్, విజయ నిర్మల లాంటి గొప్ప వాళ్లకు అవార్డులు రావాల్సిన అవసరం ఉంది. నేను ఇక నుంచి క్యాంపెయిన్ చేస్తాను అని నరేష్ అన్నారు.

# తండేల్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

జాలరి కుటుంబాలకు చెందిన రాజు (నాగచైతన్య), సత్య (సాయిపల్లవి) చిన్నతనం నుంచి ప్రేమించుకొంటారు. ప్రతీ ఏటా కొన్ని నెలలు పాటు వేటకు రాజు తన గ్రామస్థులతో కలిసి వెళ్తుంటారు. అలా కొన్ని నెలలపాటు రాజు కోసం ఎదురు చూస్తూ ఆయన ప్రేమకై పరితపిస్తుంటుంది. ఈ క్రమంలో భారీ తుఫాన్‌లో చిక్కుకొన్న రాజు బృందం భారతీయ సముద్ర జలాల సరిహద్దు దాటి పాకిస్థాన్‌లోకి ప్రవేశిస్తారు. ఇక ఇదిలా ఉండగా, తన ప్రాణం కంటే మిన్నగా ప్రేమించిన రాజును కాదనుకొని వేరే వ్యక్తితో సత్య పెళ్లికి సిద్దపడుతుంది.

రాజు, సత్య మధ్య ప్రేమ వ్యవహారం ఎలా సాగింది? సత్యకు ఇచ్చిన మాటను రాజు ఎందుకు తప్పాడు? సత్యకు ఏం మాట ఇచ్చాడు? ఎందుకు మాటను తప్పాల్సి వచ్చింది? మాట తప్పిన రాజుకు శిక్ష విధించేందుకు సత్య ఎలాంటి నిర్ణయం తీసుకొన్నది? పాకిస్థాన్ పోలీసులకు పట్టుబడిన రాజు బృందానికి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? తండేల్ అంటే లీడర్‌గా తనతో పాటు వచ్చిన 22 మంది జాలర్ల కోసం ఎలాంటి తెగింపుకు పాల్పడ్డాడు. పాకిస్థాన్ జైలు నుంచి విడుదలకు అనుమతి లభించినా రాజు బృందం ఎందుకు బయటకు రాలేకపోయింది? వేరే వ్యక్తితో సత్య పెళ్లికి సిద్దపడిన విషయం తెలిసిన రాజు రియాక్షన్ ఏమిటి? చివరకు పాక్ జైలు నుంచి ఎలాంటి కండీషన్ల మధ్య రాజు బృందం విడుదలైంది? సత్య, రాజు ప్రేమ కథకు ముగింపు ఏమిటనేది ఈ సినిమా కథ.

ఉత్తరాంధ్రలో జరిగిన యదార్థ సంఘటనను ఆధారంగా చేసుకొని దర్శకుడు చందూ మొండేటి ఎంచుకొన్న పాయింట్ బాగుంది. స్టోరీ పాయింట్ చుట్టు రాసుకొన్న లవ్ ట్రాక్ సినిమాకు ప్రాణంలా నిలిచేలా చేశాడు. కానీ కథ చెప్పడంలోను సాగదీసి సాగదీసి విసిగించేలా కొన్ని సీన్లు పెట్టుకోవడం పంటి కింద రాయిలా అనిపిస్తుంది. ఇక సాయిపల్లవి, నాగచైతన్యను బాగా నమ్ముకొని.. మిగితా క్యారెక్టర్లకు బీ గ్రేడ్ యాక్టర్లను ఎంచుకోవడం వల్ల సినిమాకు రావాల్సిన ఫీల్, స్టేటస్ మిస్ అయిందనే ఫీలింగ్ కలుగుతుంది. సాయిపల్లవికి పెళ్లి చేసుకోవాలనుకొన్న వ్యక్తిని నాసిరకమైన యాక్టర్ పెట్టడం వల్ల మూవీకి కనెక్టివిటీ మిస్ అయిందనిపిస్తుంది. కాకపోతే సాయి పల్లవి, చైతూ కోసం రాసుకొన్న సన్నివేశాలు ఫస్టాఫ్‌కు ప్లస్ పాయింట్‌గా మారాయి.

ఇక సెకండాఫ్ విషయానికి వస్తే.. పాకిస్థాన్ ఎపిసోడ్ విషయంలో స్క్రిప్టుపరంగా చాలా లోపాలు కనిపించాయి. సినిమాటిక్ లిబర్టీ ఎక్కువగా తీసుకోవడం వల్ల కథలో ఉండే ఇంటెన్సిటీ, జెన్యూనిటీ తేలిపోయింది. ఇక సెకండాఫ్‌లో కొన్ని సీన్లు ఎమోషన్స్‌ను బ్రేక్ చేశాయనిపిస్తుంది. ఇలాంటి లోపాలన్నింటిని సాయిపల్లవి తన ఫెర్ఫార్మెన్స్, ప్రజెన్స్‌తో సరిదిద్దిందనే చెప్పవచ్చు. ఇక కీలక సన్నివేశాల్లో ముఖ్యంగా ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే కొన్నీ ఎపిసోడ్స్‌లో నాగచైతన్య యాక్టింగ్ హైలెట్‌గా అనిపిస్తుంది. కొన్ని సీన్లు సాగదీసినట్టు, మరికొన్ని సీన్లు ఎమోషనల్ ఉండటంతో మిక్స్‌డ్ ఫీలింగ్స్‌తో ఎట్టకేలకు సినిమా ముగిసిందనే ఫీలింగ్ కలుగడం సహజంగానే అనిపిస్తుంది.

తండేల్ సినిమాను ఆద్యంతం సాయిపల్లవి మెట్టు ఎక్కించే ప్రయత్నం చేసింది. కథాపరంగా ఉన్న కొన్ని లోపాలను కూడా తన పెర్ఫార్మెన్స్‌తో కనిపించకుండా చేసేలా నటించింది. సత్య పాత్రలో జీవించింది. చాలా సన్నివేశాల్లో ఉద్వేగభరితమైన నటనతో ప్రేక్షకుడిని కంటతడి పెట్టించేలా చేస్తుంది. నాగచైతన్య విషయానికి వస్తే.. తన కెరీర్‌లో బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. రాజు పాత్రను ఓన్ చేసుకొని నటించిన విధానం బాగుంది. యాక్షన్, ఎమోషన్స్, లవ్ ట్రాక్‌లో చైతూ, సాయిపల్లవి జోడి ఇరగదీసిందనే చెప్పొచ్చు. మిగితా పాత్రల్లో దివ్య పిళ్లై, బబ్లూ పృథ్వీరాజ్, తమిళ నటులు కరుణాకరన్, ఆడుక్కాలమ్ నరేన్, పాకిస్థాన్ జైలర్ పాత్రలో ప్రకాశ్ బేలవాడి, మహేష్ ఆచంట తన పాత్రలకు తగినట్టుగా నటించారు.




సాంకేతిక విభాగాల పనితీరు విషయానికి వస్తే.. ఈ సినిమాకు సినిమాటోగ్రఫి, మ్యూజిక్, ఆర్ట్ వర్క్ స్పెషల్ ఎట్రాక్షన్. చాలా చోట్ల పేలవమైన సన్నివేశాలకు దేవీ శ్రీ ప్రసాద్ తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో బాగా ఎలివేట్ చేయడంలో సక్సెస్ అయ్యాడు. పాటలు సినిమాకు నెక్ట్స్ లెవెల్ అనే విధంగా ఉన్నాయి. పోర్టు సీన్లు, సముద్ర మీద సన్నివేశాలు, పాకిస్థాన్, వాఘా బోర్డర్ సీన్లను సినిమాటోగ్రాఫర్ శ్యామ్ దత్ బాగా చిత్రీకరించాడు. నాగేంద్ర ఆర్ట్ వర్క్ బాగుంది. బన్నీ వాసు అనుసరించిన నిర్మాణ విలువలు క్లాస్‌గా ఉన్నాయి.

జాలర్ల కుటుంబాల్లో ఉండే వెతలు, సాధకబాధకాల బ్యాక్ డ్రాప్‌తో ఎమోషనల్ లవ్ స్టోరి, దేశభక్తి అంశాలను కలిపి రూపొందించిన చిత్రం తండేల్. నటీనటుల పెర్ఫార్మెన్స్ ఈ సినిమాను నిలబెట్టాయని చెప్పాలి. సాయిపల్లవి పెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు బ్యాక్ బోన్ కాగా.. నాగచైతన్య యాక్టింగ్ సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్. టెక్నికల్ అంశాలు సినిమాలో డామినేట్ చేసే అంశాలుగా కనిపిస్తాయి. కథ, కథనాల పరంగా చందూ మొండేటి ఇంకా బాగా వర్క్ చేసి ఉండాల్సిందనిపిస్తుంది. లాజిక్స్, స్క్రిప్టుపరంగా లోపాలను వెతక్కుండా సినిమా చూస్తే.. సినిమా తెగ నచ్చేస్తుంది. లవ్ సీన్లు, యాక్షన్ ఎపిసోడ్స్ కొత్త అనుభూతిని పంచుతాయి. ఈ సినిమా పక్కాగా థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ సినిమా. సాయిపల్లవి, చైతూ యాక్టింగ్ కోసం ఈ సినిమాను చూడండి.. డోంట్ మిస్.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com